4. మితిలేని దురిత = జీవుల లోపల - మించి యున్న పతితుల కైనన్ = హితముగ మోక్షం = బిచ్చుటకై శో - ణిత మిచ్చెను నా - మతి కది సాక్షిగఁ ॥బాపుల॥

- పురుషోత్తము చౌధరి

## 188 సిలువ ధ్యానము

రా - ముఖారి తా - త్రిపుట

చూడరే క్రీస్తుని జూడరే - నా సఖులార - చూడరే క్రీస్తుని జూడరే = చూడరే నాముక్తి పదవికి - తేఁడు యేదశఁ గూడినాఁడో ॥చూడరే॥

1. మించి పొంతి పిలాతు సత్య మొ - కించుకైనఁ దలంప కక్కట - వంచనను గొట్టించి యూదుల - మంచితనమే కోరి యప్ప - గించెనా - మేలు గ - ణించెనా = ఇతనిఁ గాంచి కాంచి భక్తులెట్లు స - హించిరో పరికించి మీరిది ॥చూడరే॥
2. మంటికిని నాకాశమునకును - మధ్యమున వ్రేలాడుచుండఁగ - నంటఁ గొట్టఁగ సిలువ మ్రాని - కప్పగించుటకొరకు నిన్నుఁ - గాంచెనా - యిది మది - నెంచెనా = హా నా - కంట నే నిటువంటి యాపదఁ - గంటిఁ బ్రాణము లుండునే యిఁకఁ ॥జూడరే॥
3. ఊటగా రక్తంబు కారుచు - నుండ బల్లెపుఁ బ్రక్కపోటు - మాటిమాటికిఁ జూడ దుఃఖము - మరలునే తలమీఁద ముళ్లకి - రీటమా - యితనికి - వాటమా = యూదులు - మోటులై బాహాటమున నీ - పాటులను గాటముగఁ జేసిరి ॥చూడరే॥

- పురుషోత్తమ చౌధరి

## 189 గాయపర్చఁబడిన పరిశుద్ధ శిరస్సు

రా - ముఖారి (చాయ: చూడరే క్రీస్తుని) తా - త్రిపుట

వందనం నీకే వందనం - పరిశుద్ధ శిరమా - వందనం - నీకే - వందనం = వందనం బొనరింతు నీ దౌ - నందమగు ఘన నామమునకె ॥వందనం॥

1. సుందరుఁడ నీ శిరసు హేళనఁ - బొందె ముండ్ల కిరీట ముంచగ - నెందుఁ జూచిన రక్త బిందులు - చిందుచుండెడి గాయములతో - గ్రందెనా - మోము - కుందెనా = యిఁక నే - నెందుఁ బోవక నిన్నుఁ గొలిచెద - నందముగ మహిమ ప్రభావా ॥వందనం॥
2. భీకరుఁడ నీ యెదుట సర్వ - లోకములు వణికెడు ఘనముఖ - మే కరణి నుమి వేయఁబడియె వి - కార రూపము నొందికందెను - శ్రీకరా - శ్రీ శు - భాకరా = నే నీ ముఖ ప్రకాశము పాడుజేసితి - నో కరుణ భాస్కర క్షమించుము ॥వందనం॥
3. మించు నీ ముఖ లక్షణము లహ - మంచి పెదవుల రంగుఁ జూడఁగఁ - గొంచెమైనను గనుపడక కృ - శించి దౌడలు క్రుంగిపోవుట - నెంచఁగా నాలో - చించఁగా = ఆ నీ - యంచితపు బల శౌర్యములు హ - రించి పోయెను మరణ బలమున ॥వందనం॥
4. సిలువ యెదుటను నిపుడు నేనిఁక - నిలిచి నినుఁ బ్రార్థింతుఁ బ్రభువా - ఖలుఁడ నని ననుఁ ద్రోయకుము నే - నలసి సొలసిన నిన్ను విడువక - పిలిచెద - నిన్నేఁ - గొలిచెద = నీ తల - బలిమి చావున వాల్చగను నా - యేసు నినుఁ జేతులతో నాపెద ॥వందనం॥
5. నిన్ను నేఁ గొనియాడుటకు నిపు - దున్న భాషలు చాల విఁక ని - న్నెటుల నే నుతియింతునో హా - సన్న రక్షక ప్రోవు న న్నెడ బాయకు - ఖిన్నునిఁ - జేయకు = నా కొర - కిన్ని బాధల నొందితివి నా - యన్న నా జీవంబు నీదే ॥వందనం॥
6. మరణ దినమున భయము పడి నీ - కొర కెదురు జూడంగఁ గృపతో - వరబలుండా నా విరోధుని - కరకు శరములఁ ద్రుంచ రావె - శూరుఁడా - దేవకు - మారుఁడా = అటు నీ - మరణ రూపము సిలువపై నా - తరుణమునఁ జూపుము యెహోవా ॥వందనం॥

- రావూరి దావీదు

## 190 క్రీస్తు మరణము

రా - హిందుస్థాని తోడి తా - త్రిపుట

ఆహా యెంతటి శ్రమలఁ బొందితి - వయ్యో - దాహ మాయెను నీకు సిల్వపై = ద్రోహు లందరు గూడి రయ్యయ్యో - నీదు - దేహంబు బాధించి రయ్యయ్యో ॥యాహా॥